ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 24 నవంబరు, 2025 | పేజీలు : 06

## మహిళల ఉన్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి



వివరాలు మెయిన్‌లో

# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** తెలంగాణలో ప్రతి మహిళకు (అడబిడ్డలకు ) సారే పెట్టాలనే సంకల్పంతోనే తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఉక్కు మహిళ ఇందిర గాంధీ జయంతి రోజున రాష్ట్ర వ్యాప్తంగా చీరెల పంపిని చేయాలనే అలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంబించుకున్నామని తెలంగాణ బి సి రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడు తెలిపారు. అదివారం హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిని కి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు జిల్లా కలెక్టర్ కె హైమవతి తో కలిసి బొట్టు పెట్టి మహిలలకు చీరల పంపిని చేశారు . అలాగే 23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిని చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి మహిళ అర్థికంగా ఎదగాలని అలాగే మహిళ సంఘాల అభివృద్దికి కాంగ్రేస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. 10 ఏళ్ల గత ప్రభుత్వం పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వాలేదని కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాడిన తరువాత కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యాం ,పంపిని ఉచిత బస్సు ప్రయాణంలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చిందిని పేర్కోన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళ సంఘాలకు 60లక్షల వడ్డి ప్రభుత్వమే చెల్లిందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మహిళల కోసం 10 ఎకరాల్లో మహిళ శక్తి బజారును ఏర్పాటు చేస్తామన్నారు. మహిళ సంఘాల కు ఐఖ్యత కోసం యూనిఫాం ఏర్పటు చేసి వారి ఐఖ్యతకు ఉపయోగపడుతామని అన్నారు.

**గౌరవెల్లి ప్రాజెక్టుకు అడ్డంకులు తోలిగాయి, కాల్వల తవ్వాకానికి రైతులు సహకరించాలి.**

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక ప్రాజెక్టు గౌరవెల్లి ప్రాజెక్టు అడ్డంకులు తోలిగాయని ప్రాజెక్టు క్రింద ఉన్న రైతులు క్వాలల త్రవ్వకానికి సహకరించానలని కొరారు. కాల్వల పూర్తి చేసుకుని హుస్నాబాద్‌ను మెట్ట ప్రాంతమును సస్యశామలం చేస్తామని అన్నారు.హుస్నాబాద్ నాలుగు జ్లిలాల సరిహద్దులోల్ల ఉంది దీన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తన కర్తవ్యంగా పని చేసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం చేసే ప్రతి పనికి మహిళలలు దీవించి ముందుకు నడిపించాలని పిలుపు నిచ్చారు.

**మహిళలు చేయని పని లేదు, మహిలలే అన్ని రంగాల్లో ముందు ఉండాలి**
**జిల్లాకలెక్టర్ కె. హైమవతి**



ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకంను మహిళ సంఘాలు చేస్తున్నాయని మహిళలు చేయని పని లేదని మహిళలు అన్ని రంగాల్లో ఉండాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమవతి పిలుపు నిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లును చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్క మహిళ పారిశ్రామికంగా ముందుకు పోవాలని పుడ్‌ప్రాస్సెయూనిట్స్, రైస్ మిల్లులు అగ్రిబెసెస్స్ లాంటి రంగాల్లో రానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, , సహకార సంఘం చైర్మెన్ బి శివయ్య, అర్‌డివో రాంమూర్తి, డిఅర్‌డివో జయదేవ్, తో పాటు అధికారులు ముఖ్యనేతలు పాల్గోన్నారు.

## మహిళా సంక్షేమానికి సిఎం పెద్దపీట



### ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి డాక్టర్ కడియం కావ్య

**ప్రజాపక్షం/స్టేషన్‌ఘన్‌పూర్:** మహిళా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వ పెద్ద పీట వేస్తూ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తుందని వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోన ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని లింగాల ఘన్‌పూర్, రఘునాథపల్లి, స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గడ్, చిల్పూరు మండలాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేదరికాన్ని లెక్క చేయకుండా చదువుకున్నాను కాబట్టే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని, నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కరలేని పేరు కడియం శ్రీహరి అని అన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..** గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారన్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల సామాజిక, ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతీ పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ కర్ణాకర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఐలయ్య, డీఆర్‌డీఓ, ఆర్డీవో డీఎస్ వెంకన్న, డీపీఎంలు, ఏపీఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండలాల అధ్యక్షులు, వీఓలు, వీఓఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/కాటారం:** మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గర్డెన్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంథని నియోజక వర్గంలోని ఐదు మండలాలకు చెందిన మహిళ స్వయంసహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపపిణీ చేసారు.దేశ ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు.ఆడబిడ్డలకు చీర సారె ఇచ్చి గౌరవించుకోవడం తెలంగాణ సాంప్రదాయమని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు అందిస్తుందని అన్నారు.మహిళలు వృద్ధిలోకి రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని అన్నారు.మహిళలు సంతోషంగా ఉంటే వారి కుటుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని తెలిపారు.మహిళల వృద్ధికి తోడ్పాటు అందిచేందుకు మహిళా శక్తి కార్యక్రమం ద్వారా వడ్డి లేని రుణాలు పెట్రోల్ బంకులు,బస్సులు,మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లు,పాడి పరిశ్రమలు మహిళా శక్తి క్యాంటీన్లు,వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు ద్వారా వ్యాపారంలో మెళుకువలు నేర్పుతున్నామని అన్నారు.మహిళా చేతిలో రూపాయి ఉంటే పొదుపు పెరుగుతుందని ఇతరులకు అప్పులు ఇచ్చే స్థాయిలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.ఇందిరా మహిళలు శక్తి చీరలు జిల్లా కలెక్టర్ నేతతృత్వంలో మహిళా సమాఖ్యల ద్వారా ప్రతీ మహిళకు చేరుతాయని అన్నారు.మైలాన్ అనే సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధుల నుండి ఈ ఐదు మండలాలకు మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమం చేపట్టబోతున్నామని ఇప్పటికే మహాదేవపూర్ మండలకేంద్రంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు.అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.కాటారం డివిజన్‌లోని అన్ని మండలాలకు మహిళా శక్తి పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సంకీర్త్,ట్రేడ్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి,అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్,విజయలక్ష్మి ,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,జిల్లా గ్రంథాలయచైర్మెన్ కోట రాజబాబు,మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య,సింగిల్ విడో చైర్మెన్ మొండయ్య పాల్గొన్నారు.



## మోషన్ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

ప్రజాపక్షం/కేయూక్యాంపస్: హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీ లో ఆదివారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోషన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు దాదాపు 800 విద్యార్థులు హాజరైయ్యారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్డకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. దేశంలోని ఐఐటీ, నీట్ కోచింగ్ కు అగ్రగామి విద్య సంస్థ ఆయన కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ దేశ వ్యాప్తంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని దేశ వ్యాప్తంగా వీరిలో 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, 2 కోట్ల 50 లక్షల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు, అలాగే హన్మకొండ సెంటర్ నుండి మెరిట్ సాధించిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి లాప్ టాప్, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఐపాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పరీక్ష ఫలితాలు డిసెంబర్ 1వ తేదీ ప్రకటించనున్నట్లు వేణు గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజ్ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, పాఠక్, సురేందర్, మిథున్, కాలేజీ సిబ్బంది రాజు, రమేష్, లక్ష్మణ్, సుమన్, మౌనిక, ఉమ, కుమార్, నాగరాజు, సురేందర్, మనోహర్, వెంకట్, రంజిత్, అనిల్, సంతోష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నం



ప్రజాపక్షం/నెక్కొండ: గుండ్రపల్లి గ్రామానికి చెందిన పఠాన్ సలీమా అనే వివాహిత కుటుంబ సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించింది. నెక్కొండ ఎస్‌టి హాస్టల్ వద్ద రైల్వే ట్రాక్‌పై ప్రాణాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో పరిస్థితిని గమనించిన నెక్కొండ పోలీసులు వెంటనే స్పందించారు. హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అక్బర్, పోలీస్ కానిస్టేబుల్ బి స్వామి, హోంగార్డ్ కె రాజు తదితర సిబ్బంది వేగంగా అక్కడికి చేరుకొని సలీమాను ప్రమాదం నుండి కాపాడారు. అనంతరం ఆమె భర్త కరీంను పిలిపించి దంపతులకు కౌన్సిలింగ్ నిర్వహించి పరస్పరం మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకోవడానికి సూచించారు. చివరకు ఇద్దరిని సురక్షితంగా ఇంటికి పంపించారు. సకాలంలో స్పందించి ప్రాణాన్ని రక్షించిన నెక్కొండ పోలీసుల చర్య స్థానికంగా ప్రశంసలు పొందుతుంది.

## ఘనంగా ఈ కిడ్స్ ఎమ్ఎల్‌సి కార్యక్రమం

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : హన్మకొండ నగరంలోని నక్కలగుట్టలో ఉన్న నారాయణ స్కూల్ లో ఘనంగా ఎమ్ ఎల్ సి కార్యక్రమం జరిపినట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీజీఎమ్ రిజ్వానా ఇమ్రాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మ విశ్వాసాని పెంపొదించటానికి, ప్రజెంటేషన్ నైపుణ్యమును పెపోదించటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నుండి ఉన్నత అధికారి సునీత, ప్రిన్సిపాల్ వి అలేఖ్య, ఏఒ ఎండి ఆదిల్,వైఎస్ ప్రిన్సిపాల్ కరుణశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఉన్నారు.

## మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి



ప్రజాపక్షం/టేకుమట్ల: మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మండలం కేంద్రం లోని పీఎంఆర్ఎం గార్డెన్స్ లో ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై లాంఛనంగా ప్రారంభించి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, అందుకనుగుణంగానే ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డనూ తోబుట్టువుగా భావించి చీర పెడుతోందని చెప్పారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరాగాంధీ జయంతి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఇందిర గాంధీ ఒక రోల్ మోడల్ అని, బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని కొనియాడారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలనే సంకేతాన్నిచ్చేలా చీరలకు ఆకాశం రంగును ఎంచుకున్నామన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, మొగుళ్ళపల్లి , టేకుమట్ల మరియు చిట్యాల మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ 43 మంది లబ్ధిదారులకు రూ.14,62,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దీక్షలకు మద్దతు తెలిపిన సిరికొండ



ప్రజాపక్షం/భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో 37 మందికి పట్టాలు అందించడం జరిగిందని వాటికి తక్షణమే స్థలాలు కేటాయించాలని పట్టాలు పొందిన జర్నలిస్టులు కలెక్టర్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈ రిలే దీక్షలకు ఆదివారం మాజీ స్పీకర్, ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం కలెక్టర్ తో మాట్లాడుతానని అన్నారు. ప్రజా సమస్యలను వెలికితీసే జర్నలిస్ట్‌లు, తమ సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు చేయడం బాధాకర మన్నారు. భూపాలపల్లి లో జర్నలిస్టులు చేస్తున్న రిలే దీక్షలకు టిఆర్‌పి పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు మద్దతు ప్రకటించారు. వెంటనే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్పందించి పట్టాలు ఇచ్చిన 37 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ కోరారు. ఈ రిలే నిరాహార దీక్ష లో పట్టాలు పొందిన 37 మంది జర్నలిస్టు లతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రఘునాథ్‌పల్లి మండలంలో

ప్రజాపక్షం/రఘునాథపల్లి: జనగామ ఆర్డీవో కార్యాలయంలో రఘునాథపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయితీల సర్పంచ్‌ల రిజర్వేషన్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆదివారం జనగామ ఆర్డీవో గోపిరామ్, తదితర అధికారులు ఖరారు చేశారు. అందులో భాగంగా గ్రామాల వారీగా ఎంపిక చేసిన రిజర్వేషన్లలో కోమల్ల, బాంజీపేట, కుర్చపల్లి, లక్ష్మి తండా, మండెలగూడెం, నిడిగొండ, పడమటిగూడెం, శ్రీమన్నారాయణపురం, యాపలగడ్డ తండా జనరల్, రామరాయని బంగ్లా, గబ్బెట, అయ్యవారిగూడెం, కన్నయపల్లి, మల్లంపల్లి, కుసుంబాయ్ తండా, రామన్న గూడెం, శివాజీనగర్ మహిళ జనరల్, గోవర్ధనగిరి, దాసన్నగూడెం, ఇబ్రహీంపూర్ బీసీ జనరల్, ఫతేషాపూర్, కోడూర్, వెల్ది బీసీ మహిళ, మేకలగట్టు, జాఫర్ గూడెం, ఎల్లారెడ్డిగూడెం, కంచనపల్లి ఎస్సీ జనరల్, అశ్వరావుపల్లి, మాదారం, ఖిలాషాపూర్, రఘునాథపల్లి ఎస్సీ మహిళ, సోమయ్యకుంట తండ, మంగలి బండ తండ, ఆంధ్రతండ ఎస్టీ జనరల్, గిద్దబండ తండ, పొట్ట గుబ్బడితండ ఎస్టీ మహిళకు రిజర్వ్ చేశారు.

## గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల రిజర్వేషన్‌లు ఖరారు

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని 38 గ్రామ పంచాయితీలకు గాను సర్పంచ్ రిజర్వేషన్లు ఆదివారం స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఆధ్వర్యంలో రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. గ్రామాల వారీగా దర్దేపల్లి (ఎస్సీ మహిళ), ఈరవెన్ను (ఎస్సీ జనరల్), కొండాపురం (ఎస్సీ జనరల్), తిరుమలగిరి (ఎస్సీ మహిళ), తొర్రూర్ (ఎస్సీ జనరల్), వావిలాల (ఎస్సీ మహిళ), నారబోయిన గూడెం (ఎస్టీ జనరల్), నర్సింగాపురం తండా (ఎస్టీ మహిళ), సిరిసన్న గూడెం (ఎస్టీ జనరల్), బీక్యా నాయక్ పెద్దతండా (ఎస్టీ మహిళ), చీమలబాయి తండా (ఎస్టీ జనరల్), దుబ్బ తండా టి (ఎస్టీ జనరల్), దుబ్బతండా ఎస్పి (ఎస్టీ మహిళ), కిష్టాపురం తండా (ఎస్టీ జనరల్), మేకల తండా (ఎస్టీ మహిళ), పెద్దతండా కె (ఎస్టీ జనరల్), తుమ్మ సముద్రం కుంట తండా (ఎస్టీ మహిళ), అయ్యంగారిపల్లి (బీసీ జనరల్), బమ్మెర (బీసీ మహిళ), చెన్నూరు (బీసీ జనరల్),మల్లంపల్లి (బీసీ జనరల్), మంచుప్పుల (బీసీ మహిళ), గోపాలపురం (జనరల్), గుడికుంట తండా (జనరల్), గూడూరు (జనరల్ మహిళ), హట్యా తండా (జనరల్), కోతులబాధ (జనరల్), లక్ష్మీ నారాయణపురం (జనరల్), మైలారం (జనరల్ మహిళ), ముత్తారం (జనరల్ మహిళ), పెద్దతండా బి (జనరల్), రాఘవాపురం (జనరల్ మహిళ), శాతాపురం (జనరల్), తీగారం (జనరల్), వల్మిడి (జనరల్ మహిళ), విష్ణుపురం (జనరల్ మహిళ), విస్నూర్ (జనరల్ మహిళ) రిజర్వేషన్లు ఉన్నాయి.

## భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్

ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు డిగా బట్టు కరుణాకర్ నియమితులయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధికారి కంగా అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షుల పేర్ల ను ప్రకటించారు. అందులో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా కరుణాకర్ కు జిల్లా అధ్యక్షులుగా స్థానం దక్కింది. ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పనిచేసిన కరుణాకర్ ను జిల్లా అధ్యక్ష పదవి వరించింది. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు గా నియమించిన అధిష్ఠానం కు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు ప్రకటించిన అధికారులు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: జఫర్గఢ్ మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లను ఆదివారం అధికారులు ప్రకటించారు. షాపల్లి (బీసీ జనరల్), జఫర్‌గఢ్ (బీసీ జనరల్), హిమ్మతన్ నగర్ (బీసీ మహిళ), కూనూర్ (జనరల్ మహిళ), తీగారం (జనరల్ మహిళ), తిమ్మంపేట (జనరల్ మహిళ), తమ్మడపల్లి జి (జనరల్ మహిళ), తమ్మడపల్లి ఐ (జనరల్), తిడుగు (జనరల్), సూరారం (జనరల్), ఉప్పుగల్లు (జనరల్), ముగ్దుంబండ తండా (జనరల్), కోనాయిచలం (ఎస్సీ మహిళ), సాగరం (ఎస్సీ మహిళ), ఓబులాపూర్ (ఎస్సీ జనరల్), రఘునాథపల్లి (ఎస్సీ జనరల్), తిమ్మాపూర్ (ఎస్సీ జనరల్), రేగడి తండ (ఎస్టీ మహిళ), ఆళ్వార్ బండ తండ (ఎస్టీ మహిళ), దుర్గ్య నాయక్ తండా (ఎస్టీ జనరల్), లక్ష్మి నాయక్ తండా (ఎస్టీ జనరల్) రిజర్వేషన్లు ప్రకటించారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆలీంపూర్ గ్రామంలో మసూద్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తలపెట్టిన ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజాప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకు పనిచేస్తుందన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల వంటి సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, నాయకులు కరుణాకర్, యాదగిరి, ఏపీఎం రవి, సీఏలు సదానందం, నర్సింహులు, వీఓఏ లలిత, గ్రామైక్య సంఘం అధ్యక్షులు స్వర్ణలత, భాగ్యమ్మ, స్వాతి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## నూతన డిసిసి అధ్యక్షుడిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నిన్న ప్రకటించిన డిసిసి అధ్యక్షుల జాబితాలో హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఇనుగాల వెంకట రమణారెడ్డి నియమించడ పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం నాడు హన్మకొండలోని భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకొని మండల నాయకుడు ఆదరి రవీందర్ ఎన్నికల వెంకట రమణారెడ్డి కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆదరి రవీందర్ నారగోని నరేందర్ గౌడ్ గుడికందుల రాజు డాక్టర్ ఎదులాపురం తిరుపతి కుమార్ ఉన్నారు.

## కొత్తూరులో గులాబీ జెండా ఎగురడం ఖాయం

ప్రజాపక్షం/రాయపర్తి: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాయకత్వంలో కొత్తూరులో గులాబి జెండా ఎగురవేయడం ఖాయమని మాజీ జడ్పీటీసీ రంగుకుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తూరు గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు దిశగా అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకుడు సంకినేని ఎల్లస్వామి, నాయకులు దొమ్మటి సుభాకర్, కందికట్ల స్వామి, చిప్ప శ్రీనివాస్, భీమని శ్రీనివాస్, చెట్టె గట్టయ్య, కందికట్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# కాళేశ్వరం సర్పంచ్ స్థానం బిసి జనరల్‌కు ఖరారు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం సర్పంచ్ స్థానాన్ని బిసి జనరల్ కు ఖరారు చేసారు. దీంతో బిసి వర్గాలకు చెందిన పలువురు యువకులు, నాయకులు సర్పంచ్ ఎన్నికల్లో తలపడేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గతంలో మూడు మార్లు ఇక్కడి సర్పంచ్ స్థానం బిసి మహిళకు దక్కగా తాజాగా బిసి జనరల్ ఖరారు చేశారు.

# కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తులపై ఎస్‌సి ఎస్‌టి కేసు నమోదు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాసిం పల్లి గ్రామానికి చెందిన ఎస్సి నేతకాని కులానికి చెందిన బండారి తిరుపతి ని కులం పేరుతో దూషించి చెప్పుతో దాడి చేసిన అదే గ్రామానికి చెందిన బడితల వెంకట స్వామి, అతని కొడుకు బడిదల ప్రసాద్ లపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని భూపాలపల్లి సీఐ డి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, దళితులపై అవమానం దాడి కుల పరమైన వ్యాఖ్యలు చేసినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరణ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ గా సిరిశెట్టి సంకీర్త్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇక్కడ ఇంతకు ముందు జిల్లా ఎస్పీ గా పని చేసిన కిరణ్ ఖరే బదిలీ పై హైదరాబాద్ కు వెళ్లడం తో నూతన జిల్లా ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ విధుల్లో చేరారు. విధుల్లో చేరిన ఎస్పీకి ఎస్పీ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

# సత్య సాయి చూపించిన ధర్మ మార్గం అనుసరణీయం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయమని జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు శాఖ, సంక్షేమ శాఖల సిబ్బంది రఘు, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, కరుణ, నిస్వార్థతల ప్రతిరూపం సత్యసాయిబాబా



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** చల్వాయి 5వ బెటాలియన్ ఆవరణలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా కె సుబ్రహ్మణ్యం హాజరై సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాల వేశారు కమాండెంట్ మాట్లాడుతూ ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హృదయాలను ప్రేమ దయ సేవతో నింపిన మహానుభావుడు శ్రీ సత్య సాయిబాబా గారి 99వ వార్షికోత్సవం అయన జీవితం ఒక ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు మానవతకు చేసిన అపార సేవల పథం కూడా శ్రీ సత్యసాయి బాబా1926 నవంబర్ 23న ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తి గ్రామంలో రత్నాకర ఈసమ్మ దంపతులకు జన్మించారు సంగీతం నృత్యం కవిత్వం సేవ అన్నింటిలోను ఆయన సహజ ప్రతిభ వెలిగింది 1940లో కేవలం 14 యేళ్ల వయస్సు ఆయన తనను సత్యసాయిబాబా గా ప్రకటించి మానవాళికి ప్రేమ సత్యం ధర్మం శాంతి అహింస అనే ఐదు శాశ్వత విలువలను బోధించడానికి తన జీవితం అంకితం చేశారు మతం అనేది మనిషిని మంచి మనిషిగా రూపొందించడానికి మార్గం కలహాలకు కారణం కాదు వివిధ దేశాలు మతాలు భాషలు జాతుల ప్రజలు ఆయనను ఒక ప్రపంచ గురువుగా గౌరవించారు సేవా కార్యక్రమాలు విషయానికి వస్తే బాబా నిస్వార్థ సేవకు సమానార్థకంగా నిలిచారు విద్య వైద్య నీటి సరాఫరా ఇవి మూడు రంగాల్లో ఆయన చేసిన కృషి అపారమైనది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్ రావు రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ సాయిబాబా వెంకటేశ్వర్లు జె ఏ సందీప్ ఆర్‌ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# 26న జిల్లా కేంద్రలలో ధర్నా



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని పసర లో తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ సమావేశం గౌరారపు చంద్రశేఖర్ ఆధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మూడు శోభన్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎస్కేఎం పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రాలలో నవంబర్ 26 న నిరసన ప్రదర్శనలు ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈరోజున కేంద్ర పభుత్వం సిసిఐ ద్వారా 7 క్వింటాల్లో మాత్రమే నువ్వులు చేస్తారని పేర్కొంటున్నది మిగతా పత్తిని ఎవరు కొనుగోలు చేయాలి అంతేకాకుండా కపాస్ పేరుతో రైతులు ఆన్లైనో నమోదు చేసుకొని పత్తిని అమ్మాలని నిబంధన చేస్తే ఈ రోజు ఏ రైతు నమోదు చేసుకుంటాడని అనేక మంది రైతులకు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఈ యాప్ తెలవక ప్రైవేటు వ్యాపారస్తులకు అడ్డకి పావు షేరు అమ్మవాల్సి వస్తుందని పేర్కొన్నారు అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు కూడా అవలంబిస్తుందని 59 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక వ్యతిరేక విధానాలు అనుభవిస్తుందని ఉపాధి హామి చట్టం నిధులను తగ్గించి వేసి ఆన్లైన్ పేరుతో అనేక మంది జాబ్ కార్డ్లు ను తీసివేసి కూలీలను తగ్గించి వేస్తుందని ఉపాధి హామి పనులకు నిధులు కోత పెడుతుందని కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా సంస్కరణలు తీసుకువస్తూ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని దానికి నిరసనగా నవంబర్ 26న జిల్లా కేంద్రాలలో జరుగు కార్మిక కర్షక రైతు ప్రదర్శనను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని మిల్లర్స్ క్వాంటాలకు రెండు నుండి ఐదు కిలోలు కట్ చేస్తున్నారని పేర్కొన్నారు అసలే అతి వృష్టి వల్ల దిగుబడి తగ్గి ఎకరాకు 10 క్వింటాలు నుండి 15 క్వింటాలు మాత్రమే దిగుబడి వస్తుందని దీంట్లో మిల్లర్స్ కట్ చేస్తే రైతులు ఆత్మహత్య చూసుకోవాల్సిన పరిస్థితి పడుతుందని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లా మొక్కజొన్న వేలాది ఎకరాలలో పండిస్తే ఈ రోజున దళారులు క్వింటాలుకు 1700 నుండి 1800 మాత్రమే కొనుగోలు చేస్తామని పేర్కొంటున్నారని క్వింటాలకు నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని ప్రభుత్వం ములుగే జిల్లాలో రైతుల పండించిన మొక్కజొన్న మొత్తం కొనుగోలు చేయాలని దళారి వ్యవస్థను అరికట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి గుండు రామస్వామి కోటేశ్వరరావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపిఎస్ పాఠశాలకు ఇనుప గేటు బహూకరణ



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల మహబూబాబాద్ నందు పాఠశాల నేమ్ బోర్డు మరియు గేటును దాత రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆర్ఇడబ్ల్యుఏ) జిల్లా అధ్యక్షులు శ్రీ సంకా బద్రి నారాయణ గారు ప్రారంభించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామోజీ నాయక్ మాట్లాడుతూ దాతను అభినందించినారు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇంకా దాతలు ముందుకు రావాలి కోరినారు. ప్రభుత్వ పాఠశాల నాణ్యమైన విద్య అందుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కిషన్, సత్యవతి, నాగముని, వరలక్ష్మి ,లక్ష్మి, చామంతి ,సృజన, నవీన మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

**ప్రజాపక్షం/ములుగు:** విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. ములుగు జిల్లా స్థాయి కబడ్డీ సెలెక్షన్స్ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా నాయకులు పాల్గొన్నారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన ములుగు జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్‌లో పాల్గొనే క్రీడాకారులందరికి ఆల్ ది బెస్ట్ చెప్పి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికలో కూడా రాణించి ములుగు జిల్లాకు, అన్ని రంగాల వారికి మద్దతుగా ఉంటున్న మంత్రి సీతక్కకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ములుగు జిల్లా క్రీడాకారులకు ఎలాంటి అవసరం వచ్చిన మంత్రి సీతక్క, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గానీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చి క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

# రిజర్వేషన్ల తుది జాబితా విడుదల

**ప్రజాపక్షం/సంగెం:** మండలంలో 33 స్థానాలకు కేటాయింపులు ఖరారు: ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ రిజర్వేషన్లు ఇలా ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల జాబితాను అధికారులు తాజాగా ప్రకటించారు. మండలంలోని మొత్తం 33 స్థానాలకు సామాజిక న్యాయం ప్రకారం కేటాయింపులు చేశారు. ఈ జాబితా విడుదలైన వెంటనే రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఏ ఏ గ్రామాలు తండాలకు ఏ రిజర్వేషన్లు దక్కాయో పూర్తి వివరాలు కింద ఇవ్వబడ్డాయి: రిజర్వేషన్ల సంక్షిప్త వివరాలు ఎస్టీ: 8 స్థానాలు (మహిళలు: 4, జనరల్: 4) ఎస్సీ : 5 స్థానాలు (మహిళలు: 2, జనరల్: 3) బీసీ : 6 స్థానాలు (మహిళలు: 3, జనరల్: 3) జనరల్/ఓసీ : 14 స్థానాలు (మహిళలు: 7, జనరల్: 7) మొత్తం స్థానాలు: 33 రిజర్వేషన్ల పూర్తి జాబితా ఎస్టీ కేటగిరీ – 8 స్థానాలు బాలు నాయక్ తండ జెండ్రాల్ బిక్కోజు నాయక్ తండ జెండ్రాల్ పెద్ద తండా ఉమెన్ పోచమ్మ తండా జెండ్రాల్ సోమ్లా తండా ఉమెన్ వి ఆర్ ఎం తండా ఉమెన్ పల్లారుగూడా ఉమెన్ వంజరుపల్లి జెండ్రాల్ ఎస్సీ కేటగిరీ – 5 స్థానాలు కాపుల కనపర్తి జెండ్రాల్ లోహిత జెండ్రాల్ గావి చర్ల జెండ్రాల్ కాట్రపల్లి ఉమెన్ ఆశాలపల్లి ఉమెన్ బీసీ కేటగిరీ – 6 స్థానాలు కృష్ణానగర్ ఉమెన్ కుంటపల్లి ఉమెన్ తిమ్మాపురం జెండ్రాల్ రామచంద్రాపురం జెండ్రాల్ రంగంపేట జెండ్రాల్ చింతలపల్లి ఉమెన్ జనరల్/ఓసీ కేటగిరీ – 14 స్థానాలు గొల్లపల్లి ఉమెన్‌కొత్తగూడెం జెండ్రాల్ తీగరాజు పల్లి జెండ్రాల్ మొండ్రాయి ఉమెన్ నార్లవాయి జెండ్రాల్ షాపూర్ ఉమెన్ నల్లబెల్లి ఉమెన్ సంగెం ఉమెన్ గాంధీనగర్ జెండ్రాల్ వెంకటాపూర్ జెండ్రాల్ ముమ్మడివరం జెండ్రాల్‌నర్సానగర్ ఉమెన్ ఎల్గూర్ స్టేషన్ ఉమెన్ గుంటూరు పల్లి జెండ్రాల్ గ్రామాల్లో చాలా కాలంగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ వ్యవస్థపై కూడా క్లారిటీ వచ్చింది. దీంతో గ్రామాల్లో అభ్యర్థుల లెక్కలు, రాజకీయ లెక్కలు మరింత ఉత్కంఠ రేపుతున్నాయి గత కొన్ని వారాలుగా సర్పంచ్ ఎన్నికలపై వస్తున్న వదంతులు, అనుమానాలు, మోసపూరిత ప్రచారాలన్నింటికీ ఇక్కడితో బ్రేక్ పడినట్లే. సంబంధిత శాఖల సమన్వయంలో వచ్చే నెల డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మొత్తం మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగవంతం అవుతున్నాయి. జిల్లాల వారీగా ఎన్నికల బృందాలు రూపొందించడంతో పాటు పోలింగ్ సిబ్బందికి సూచనల కోసం ప్రాథమిక ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ అన్నారు. మండలంలోని బుట్టాయిగూడెం గ్రామ సమీప హన్మంత్ వాగు బ్రిడ్జి వద్ద ఆదివారం కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఏటూరునాగారం నుండి తుపాకులగూడెం రహదారిపై వచ్చి పోయే వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, తదితర వాహన పత్రాలు పరిశీలించి ప్రయాణికులను విచారించి వివరాలు తెలుసుకొని వదిలేశారు.ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ వాహనదారులు అనుమతి పత్రాలు కలిసి ఉండాలని తెలిపారు. మండలంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# నెక్కొండలో ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పట్టణంలోని నందమూరినగర్ కాలనీకి చెందిన ఈదునూరి దిలీప్, విద్యానగర్ కాలనీకి చెందిన కక్కెర్ల శ్రీకాంత్‌లకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.సాయికృష్ణ, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, రాచకొండ రఘు, సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్లు దొడ్డ విజయ్, రమేష్, బండి శివతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో హాజరయ్యారు. కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న గృహాల మంజూరుతో స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమయ్యింది.

# నరసింహుని ఆలయంలో భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగానంలో రెండవ యాదాద్రిగా పిలువబడే మల్లూరు శ్రీ హేమచల శ్రీ నృసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ ఆదివారం సెలవు కావడం తో కుటుంబ సభ్యుల పరంగా దైవ దర్శనానికి స్వామివారి ఆలయంలో దూర ప్రాంతాల నుండి భక్తులు మల్లూరు గుట్టకు చేరుకొని ముందుగా చింతామణి జలపాతం వద్దా స్నాలలు ఆచరించి జలంజనేయ స్వామిని దర్శించి ఆలయంలో భక్తుల రద్దీతో హరి నామస్మరణంతో ఆలయం మర్మోగుంది వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు అర్చనలు అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదసాలు భక్తులకు అందజేశారు.

# వైభవంగా... అమ్మవారికి లక్ష పుష్పార్చన

### భక్తులతో పోటెత్తిన ఆలయాల సముదాయం

### అమ్మవారి నామస్మరణతో మార్మోగిన శంభూగిరులు

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆదివారం వైభవంగా మూల నక్షత్ర విశేష పూజలు జరగగా, పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ చిన్నారులకు విద్యారంభం చేయించారు. తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో పేద పండితులు మూలా నక్షత్ర మహోత్సవానికి అంకురార్పణ చేయగా, అనంతరం



అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు, చండీ హోమం, లక్ష పుష్పార్చన తదితర ఘనంగా నిర్వహించారు. ఆల య సముదాయం భక్తులతో పోటెత్తగా, శంభూగిరులు అమ్మవారి నామ



స్మరణతో మార్మోగాయి. ఆలయం వద్ద ఆధ్యాత్మిక వైభవం సంతరించుకోగా, విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

## మహిళలకు చీరలు పంపిణీ



**ప్రజాపక్షం/గజ్వేల్:** వర్గల్ మండల కేంద్రంలో ఆదివారం స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇందిరా మహిళ శక్తి యూనిఫామ్ చీరలు పంపిణీ చేశారు. ఏపిఎం కిరణ్ కుమార్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ నర్సింలు, వివోఏలు విజయ, లత, లావణ్య, మరియు మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు వహీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల నర్సారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్రెడ్డి, నేతలు నందు, గోవర్ధన్ రెడ్డి, వాజిద్, మక్తాల రవి తదితరులు పాల్గొన్నారు.

## పైడకుల అశోక్‌కు సన్మానం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

**ప్రజాపక్షం/మంగపేట:** ఆదివారం రోజున అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసిన జాబితా లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా రెండవ సారి ఎన్నిక అయినా డైనమిక్ లీడర్ ప్రజా నాయకులు పైడకుల అశోక్ పటేల్ ని హన్మకొండ సుబేదారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కారించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ సందర్భంగా నిజాయితీ నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో అండగా నిలబడి ములుగు గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసిన అశోక్ కే మళ్ళీ పట్టం కట్టిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ అన్నా అంటే నేనున్నా అనే ధైర్యంతో అనుక్షణం ప్రజా హితం అయ్యి నిరంతరం ప్రజల మధ్యలో ఉండే నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడికి రెండవ సారి అధ్యక్షులు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంతన్నకి మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మాజీ మల్లూరు దేవస్థానం చైర్మన్ పు రుషోత్తం, గంగినేని శేషగిరి, ఆకు పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి సత్యసాయి బాబా జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం పుట్టపర్తి భగవాన్ సత్య సాయిబాబా 99వ జయంతి వేడుకలను గ్రామాల పెద్దల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘననివాళులు అర్పించారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి గుండె చికిత్స కొరకు ఎంతోమందికి ఉచిత ఆపరేషన్ లు చేయించిన ఆపద్బాంధవుడుగా నిలిచిన మానవ రూపంలో ఉన్న భగవంతుడు సత్య సాయిబాబా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, వీర ముల్లు



అంజయ్య, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, బండారి ప్రశాంత్, రాము, పంపరి శివకుమార్, కనక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చల్లంగా చూడమ్మా



**ప్రజపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది. వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటి తోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మణిక్య రెడ్డి, ఆలయ కమిటీ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, సతీష్ గౌడ్, మధుసుధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది అశోక్, రాజు, పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం, సేవాలో కాంగ్రెస్ ప్రభుత్వం

### మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది


**ప్రజాపక్షం/పాపన్నపేట:** గత పది ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో అవినీతి, అప్పులు తప్ప వారు చేసింది ఏమీ లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం, సేవా కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని వెలుగు మండల సమైక్య ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చీరలు పంపిణీ చేశారు. అనంతరం గాంధారిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు అశోక్ కూతురి కేశఖండనం, పంచాయతీ కార్యదర్శుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బలరాం కూతురు, కుమారుడు పుట్టు ఓల్లలు కార్యక్రమంలో పాల్గొన్నారు. చీరలు పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపికైన మహిళా గ్రూపు సభ్యులకు ఆ గ్రూపుల ద్వారా రూ.2 లక్షల మేరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం,



గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సొంత ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సేవతో ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, శ్రీకాంతప్ప, పంతుల భూమయ్య, గౌస్ పాషా, చోటు, షాహిద్ పాషా, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన

### మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యానారాయణ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నార్లాపూర్ మాజీ సర్పంచ్ రావిపల్లి అమరసేనా రెడ్డికి ఇటీవల ఆపరేషన్ అయినందున ఆయనను పరామర్శించడానికి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ ఆదివారం ఆయన నివాసంలో దాదాపు రెండు గంటల పైన ఆరోగ్యరీత్యా పరామర్శించడం జరిగింది. ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## మహిళల గౌరవమే ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/నెక్కొండః** మండలంలోని పత్తిపాక గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సందడిగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు హాజరై అర్హులైన మహిళలకు చీరలను అందజేశారు. ప్రతి పేద కు టుంబం పండగలా జరుపుకునేలా ప్రభుత్వం చీరల పంపిణీ చేపట్టిందని, ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా చీరలు అందజేస్తున్నామని తెలిపారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, గ్రామ నాయకులు ఉసిల్లపాటి రాజు, బొల్లేబోయిన సురేష్, పసునూటి లక్ష్మి నారాయణ, దొమ్మటి నారాయణ, దొమ్మటి మనోహర్, వివో అధ్యక్షురాలు ఇదునూరి రమ, లావుడ్యా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వెహికల్ ఇస్తే కఠిన చర్యలు

### ఎస్సై పోచయ్య

**ప్రజాపక్షం/రేగోడ్:** రేగోడ్ ఉన్నతా అధికారుల ఆదేశాల మేరకు మండలలో లింగంపల్లి లో వాహనాలు తనిఖీ నిర్వహించారు ఎస్సై పోచయ్య మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ మొబైల్ హెల్మెట్ లేకుండా వాహలు నడాపితే మైనర్లకు విద్యార్థులకు వాహలు ఇస్తే వాహలు సిజ్ చేస్తామని అన్నారు తల్లిదండ్రుల పైన కఠన చర్య తీసుకుంటామని అన్నారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తగా ఉండాలి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపిలు చెప్పవద్దని అన్నారు. వ్యక్తులు బ్యాంకు మేనేజర్



అంటూ కాల్ చేస్తున్నారని వాళ్లకు ఓటిపి చెప్పవద్దని సూచించారు అనంతరం మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు.ఎ స్ఐ పెంటయ్య సిబ్బంది ఉన్నారు.

## చీరల కావాలంటే యాప్ తప్పనిసరి

**ప్రజాపక్షం/నెక్కొండః** మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో చీరలను పొందాలంటే తప్పనిసరిగా ప్రత్యేక యాప్‌లోనే నమోదు చేయాలని సంబంధిత శాఖ సూచించింది. యాప్‌లో జిల్లా, మండలం, ఆధార్ నెంబర్, గ్రామ వివరాలు ఎంపిక చేసి, సభ్యురాలి సర్వే వివరాలు నమోదు చేసిన తర్వాతనే చీర కేటాయింపు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఒకసారి పంపిణీ అయిన చీర వివరాలు మరల నమోదు కాకుండా యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. చీరల పంపిణీ వేగంగా, లోపరహితంగా సాగేందుకు ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/కోహెడ:** మహిళలను కోటీశ్వరుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మంత్రి ముఖ్య అతిథిగా మంత్రి హజరై కలెక్టర్ హైమావతి,జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి,కోహెడ మార్కెట్ చైర్మెన్ నిర్మల జయరాజ్,డిఆర్డీవో జయదేవ్,ఆర్డీవో రామ్మూర్తిలతో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాంటులు బస్సులు ఇవ్వడం జరిగిందని అన్నారు.రాష్ట ఎక్కడ మహిళా సంఘాల మీటింగ్ జరిగిన హుస్నాబాద్ స్టీల్ బ్యాంక్ ద్వారా ప్లాస్టిక్ నియోజకవర్గ రహితంగా మారిందని అన్నారు.కుల సర్వేలో కులం,మతం,రాజకీయాలు కాదు ఏ కుటుంబం ఐతే



విద్యలో మంచిగా ఉందో ఆ కుటుంబంలో పరిస్థితులు బాగున్నాయని అన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు ఒక్కో మెట్టు పూర్తి చేసుకోని ప్రాజెక్టు పూర్తి చేసుకున్నామని అన్నారు.కాలువల్లో భూములు కోల్పోతున్న వారికి దన్యావాదాలు వారి త్యాగాలతో ప్రాజెక్టు పూర్తి అవుతుందని అన్నారు.ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు పోతామని అన్నారు.

### కోహెడ మార్కెట్ యార్డును పరిశీలించిన మంత్రి

మండల కేంద్రలోని మార్కెట్ యార్డును మంత్రి



పొన్నం పరిశీలించారు.గతంలో నూతన మార్కెట్ కమిటీ ప్రమాణా స్వీకార కార్యక్రమానికి హాజరు కాలేనందున ఆదివారం పరిశీలించి చైర్మెన్ నిర్మల జయరాజ్,కమిటీ సభ్యులను సన్మానించారు.అనంతరం మార్కెట్ యార్డు ప్రహరి గోడ మంజూరు చేయాని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.అనంతరం మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఏసిడిపి నిధుల నుండి 10 లక్షల రూపాయాలను మంజూరు చేసి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవలు నిరంతరం కొనసాగాలి

## మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :**శరీరం శాశ్వతం కాదని.. సేవ శాశ్వతం అంటూ చాటి చెప్పిన వ్యక్తి సత్యసాయి బాబా అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట సత్యసాయిబాబా దేవాలయంలో జరిగిన భగవాన్ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సాక్షాత్తు భగవంతుని అవతారం సత్యసాయి బాబా గురించి మాట్లాడే అవకాశం దక్కడం నిజంగా నా అదృష్టమన్నారు. సాయిబాబా కులమతాలకు ప్రోత్సహించలేదన్నారు. పేద,ధనిక వర్గాలకు విడమరిచి చూడలేమన్నారు. ఒక్కటే కులమని అది మానవ కులం ఒక్కటే ,మతం అది ప్రేమను పంచే మతమన్నారు.ఒక్కరే దేవుడు అది సాయం చేసే వారు దేవుడు అన్నారు. ఈ గొప్ప మాటలను ఆచరిస్తూ తన ఆశ.శ్వాసగా జీవించారన్నారు. రాష్ట్రపతిగా పనిచేసి అందరి మన్ననలు పొందిన అబ్దుల్ కలాం లాంటి కూడ బాబాను ఆచరించారన్నారు.



కెసిఆర్‌తో తాను పుట్టపర్తి వెళ్లి సత్యసాయి బాబాను దర్శించుకొని మూడ రోజుల పాటు అక్కడే ఉండి వారి సేవల్లో ఉన్నవారి అందించే సేవలు చూసామన్నారు. ఎంతో లక్షల మంది సేవల్లో పాల్గొన్నారు. తన ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను పొందిన సచిన్ టెండుల్కర్, సునిల్ గవస్కర్ లాంటి క్రికెటర్లు సైతం సత్యసాయికి భక్తులుగా మారినట్లు తెలిపారు. 2011 లో బాబా అస్తమించటం వరి జీవితంలో ఒక సందర్భం మాత్రమేనని కాని నేటికి వారి ఆశయాలను నలుదిశలుగా అమలవుతున్నట్లు తెలిపారు. ఇంకా వందేళ్లయిన ,వెయ్యేళ్లయిన సత్యసాయి ఆశయాలను కొనసాగుతూనే ఉంటాయన్నారు. బాబా 80 వ పుట్టిన రోజున పుట్టపర్తిలో 10 లక్షల మంది వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. నేడు ప్రత్యక్షంగా లేకున్న ఈ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది వారి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఇంతకు మించిన నివాళి ఆద్దైవ స్వరుపుడికి ఇంకేముంటుందన్నారు. పుట్టపర్తిలో పుట్టిన సత్యసాయి సేవలు పుట్టపర్తికే పరిమితం కాలేదని 166 దేశాల్లో 10 వేల సత్యసాయిసేవల సంస్థలు నిరంతరం మానవ సేవ లో, ధర్మ స్థాపనలో తరిస్తున్నాయన్నారు. పెట్టి మంచి చదువు చెప్పించి వారి భవిష్యత్తును బంగారుమయం చేశారన్నారు. సిద్దిపేట జిల్లాకు సత్యసాయికి ఏంతో అనుబంధం ఉందన్నారు. తెలంగాణలో ఏకైక చిన్న పిల్లల గుండే శస్త్ర చికిత్స ఆసుపత్రిని సిద్దిపేటలో ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలే కాదని సహాస్త్ర శతజయంతి ఉత్సవాలు జరుపుకోవటానికి అన్ని విధాల అర్హులన్నారు. సిద్దిపేటలో శతజయంతి ఉత్సహాలు ఘనంగా నిర్వహించటం చాల సంతోషకరమాన్నరు.

## పండగ వాతావరణంలో చీరల పంపిణీ

**ప్రజాపక్షం/నెక్కొండః** ప్రభుత్వం మహిళలకు అందించిన ఇందిరమ్మ చీరలను ఆదివారం మండలంలోని 39 గ్రామ పంచాయతీలలో మహిళా సంఘాల నేతలు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు పండట వాతావరణంలా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రుగొండ గ్రామంలో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామాలలోని ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం నిరంతరం అందేలా కృషి చేస్తానని తెలిపారు. వడ్డే ముత్తిలింగం, బోనగిరి శివ, బత్తిని శ్రీధర్, సంగని ప్రకాష్, బాకీ మహేష్, విఓ అధ్యక్షురాలు రాళ్లబండి వాణి, దొంగరి స్వర్ణ, బాకీ బిక్షపతి, బోనగిరి రాధికతో పాటు ఆయా గ్రామ మహిళలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# యువతను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

## ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేని మహేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా యువతకు భరోసా కల్పిస్తూ తీసుకోచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం ఏమయిందో అని ప్రశ్నించారు.రాష్ట ప్రభుత్వం ఆరు వందల కోట్లు బడ్జెట్ కేటాయించామని మార్చి 15న దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 5న చివరి తేదీగా సూచించారని అన్నారు.జూన్ 2న అభ్యర్తుల జాబిత విడుదల చేస్తామని చెప్పి నేటికి రాజీవ్ యువ పథకం గురించి మాట్లాడక పోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో సుమారు 45 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.గత అసెంబ్లీ సమావేశంలో జాబ్ క్యాలెండర్ ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి స్పష్టంగా అక్టోబర్లో గ్రూప్ 1,జనవరిలో డిఎస్సీ నోటిఫికేషన్ వేస్తామని హమీ ఇచ్చి ఇప్పటి వరకు నోటిఫికేషన్ విడుదల చేయలేదని అన్నారు.ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నోటిఫికేషన్ ఇవ్వాలని అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని ఏఐవైఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రొడ్డ చరణ్,అంతటి రాకేష్,కట్కూరి నరేష్,లడె నరేష్,సంగెం కృష్ణ,ఎల రవి,మహేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## బిల్లా శివానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ

**ప్రజా పక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామంలోని చెక్కుతండాలో ఆదివారం బిల్లా శివానిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు సుమారు 100 హైజెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను ట్రస్ట చైర్మన్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డితో కలిసి అందచేశారు. రానున్న రోజుల్లో ట్రస్టు సేవలు విస్తరిస్తామని, తండాల్లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డిల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల నర్సయ్య, ఉల్లెంగుల యాదగిరి, బీరం వెంకట్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి, బండ యాదగిరి, చిర్ర సామేలు, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చిర్ర శ్రీధర్, గుగులోతు వెంకన్న, లక్‌పతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,జిల్లా కలెక్టర్ సత్యశారదలు అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 317 మంది లబ్ధిదారులకు 3.17 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు అందించారు. కలెక్టర్ డాక్టర్ సత్యశారదా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోటి మహిళలు కోటీశ్వరులు లక్ష్యానికి ప్రతి మహిళా సంఘం (ఎస్‌హెచ్‌జి) భాగస్వామిగా మారాలని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రంగంలో మహిళా సంఘాలు చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, ప్రస్తుతం ఒక మహిళా సంఘం మెగా టెక్స్టైల్ పార్క్‌కు ప్లాస్టిక్ వ్యర్థాల పంపిణీ చేస్తూ మంచి ఆదాయావకాశాలను సృష్టించుకున్న ఉదాహరణను వివరించారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు స్థానిక వనరులను వినియోగించుకుని ఆదాయ వృద్ధికి దోహదపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ రమణా రెడ్డి, అన్నిమండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయ వేడి

**ప్రజాపక్షం/నెక్కొండః** రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతుందనే ప్రచారంతో నెక్కొండ మండలంలోని 39 గ్రామాల్లో రాజకీయ పిచ్చుకలు ఒక్కసారిగా రెపరెపలాడుతున్నాయి. సోషల్ మీడియాలో పత్రికలలో వినిపిస్తునన ఎన్నికల ప్రకటనలు గ్రామ రాజకీయ వాతావరణాన్ని ఒక్కసారిగా మండింపచేశాయి. ఎప్పుడూ నిత్య జీవితంలో కదిలే గ్రామ వీధుల్లో ఇప్పుడు మాత్రం రాజకీయ చర్చలే ప్రధానంశం. గ్రామం తలుపుతట్టే ప్రతి మనిషిని పలకరింపులతో, వంగి మరి నమస్కారాలతో కరచాలనం చేసే ఆశాహుల రద్దీ రోజు రోజుకు పెరుగుతుంది. మనం ఉన్నాం... చేయగలం...మీరు నలబడితే చాలు అనే అభయంతో ఆ రోజు పూట గడిపే మందు బాబులు వారి నినాదాలు, ప్రతి ఇంటి ముందు వినిపిస్తున్నాయి. ఓట్లు పొంది గెలుపు సాధించేందుకు పదవుల ఆశతో పరుగులు పెడుతున్న వార్డు సభ్యుల, ఉప సర్పంచ్, సర్పంచ్ అభ్యర్థుల కాళ్లు నేలను అంటట్లేదు. ఇప్పటి వరకు గ్రామ దేవాలయం వద్ద కనబడని నేతలు కూడా ఇప్పుడు పొలాల దారి పట్టి రైతులను పలకరిస్తున్నారు. రోజులకు రోజులు మరిచిన బంధుత్వం గుర్తుకు తెచ్చుకుంటు ఎలా ఉన్నారు అన్నా? తమ్మి, అక్క, బావ, వదిన, పెద్దమ్మ, చిన్నమ్మ, మామ అంటూ వరుసలతో పిలుస్తూ మునిపాలతో ఓట్ల వైపు తిరుగుతున్నారు. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకోవడం కోసం గ్రామ పెద్దల ఇళ్ల దారులు సద్దుమణగడం లేదు. గ్రామాల్లో కాఫీ హోటళ్లలో చెట్ల నీడల్లో జరిగే రాజకీయం మాటల పోటీలు మరల మండిపోతున్నాయి. ఎవరు వస్తారు? ఎవరెవరు నిలుస్తారు? ఎవరికి ఏ పార్టీ మద్దతు? అన్న ప్రశ్నలు ఒక్కో ఇంట్లో వేడెక్కిన చర్చలవుతున్నాయి. ముఖ్యంగా గత ఎన్నికలలో ఓటమి చవిచూసిన నేతలు ఈసారి పోటీ చేయాలా వద్దా అనే సందిగ్ధంగా ఉన్నారు. కొత్తగా రంగం సిద్ధం చేస్తున్న యువత కూడా గ్రామాల్లో కొత్త శక్తిని నింపుతున్నారు. నెక్కొండ మండలంలోని 39 గ్రామాలన్ని చిన్నపాటి రాజధానుల్లా మారిపోయాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రభుత్వం ఎప్పుడు ప్రకటించిన నెక్కొండ మండలంలోని గ్రామాల్లో ఇప్పటికే రాజకీయ వేడిలో మునిగిపోయాయి.